## 25 లక్షల నిధులతో ఏరియా ఆసుపత్రి లో బట్టలు ఉతికే యంత్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



**జీ న్యూస్ భైంసా:** ఏరియా ఆసుపత్రి లో 25 లక్షల రూపాయల నిధులతో ఏర్పాటు చేసిన బట్టలు ఉతికే యంత్రాన్ని ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఆసుపత్రి కి వచ్చే రోగులకు ఇబ్బందులు కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఏరియా ఆసుపత్రి ని మరింత ఆధునికరించి,రోగులకు మెరుగైన వైద్య సేవలు అందిస్తామన్నారు. భైంసా లో ప్రసూతి ఆసుపత్రి ని ఏర్పాటు చేస్తామని,ఆసుపత్రి ఏర్పాటుకు ఐదు ఎకరాల స్థలాన్ని సేకరించినట్లు చెప్పారు. కార్యక్రమం లో డిసిహెచ్ఓ సురేష్, ఏరియా ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ కాశీనాథ్, వైద్యులు అనిల్, విజయానంద్, ఆస్పత్రి సిబ్బంది, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## ఆపదలో ఉన్న వారికి రక్తం దానం చేసిన డాక్టర్ మోహన్



**జీ న్యూస్ లోకేశ్వరం:** పట్టణంలోని డాక్టర్ మోహన్ స్వామి తన మనుమరాలు నైనిక పుట్టిన రోజు సందర్భంగా గవర్నమెంట్ ఏరియా హాస్పిటల్ లో వచ్చి బి+విఇ బ్లడ్ ఇచ్చారు. ప్రతి సంవత్సరం తన మనుమరాలు పుట్టిన రోజు బ్లడ్ డొనేట్ చేయడం అలవాటు. ఈ క్రమంలో బ్లడ్ బ్యాంక్ రక్త నిధికి వచ్చి తన బి పాజిటివ్ రక్తం దానం చేసి ఒక నిండు ప్రాణాన్ని కాపాడారు. ఆపదలో ఉన్న వారికి రక్తం ఇచ్చిన దాత మోహన్ కు వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఇప్పటివరకు పాలు మార్లు రక్తం ఇవ్వడం జరిగిందన్నారు. ముఖ్యంగా యువత తమ వంతు సామాజిక బాధ్యతగా ముందుకు వచ్చి రక్తదాన కార్యక్రమంలో పాల్గొనాలన్నారు, ఆపదలో మేమున్నాం అంటున్న భైంసా బ్లడ్ డోనార్ సభ్యులు ఉన్నారన్నారు. ఆయన వెంట, రాజేశ్వర్, రాకేష్, సురేష్,తదితరులు పాల్గొనారు.

## వాహనాలు నడిపే వారు హెల్మెట్, వాహన పేపర్లు తప్పని సారిగా ఉండాలి..



### పెద్దపల్లి ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్...

**పెద్దపల్లి, డిసెంబర్ 08:** వాహనాలు నడిపే వారు హెల్మెట్, వాహన పేపర్లు తప్పని సారిగా ఉండాలని లేని పక్షంలో కఠిన చర్యలు ఉంటాయని పెద్దపల్లి ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్ అన్నారు. రామగుండం సీపీ ఆదేశాలు మేరకు పెద్దపల్లి పట్టణంలోని అయ్యప్ప జంక్షన్ వద్ద ట్రాఫిక్ పోలీసులు వాహనాలపై విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించే వాహనదారులపై చర్యలు తీసుకుంటూ, హెల్మెట్, లైసెన్స్, వాహన పత్రాల పరిశీలన చేశారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ... వాహన వాహనాల నడిపే వారు హెల్మెట్, వాహన పేపర్లు తప్పని సారిగా ఉండాలని లేని పక్షంలో కఠిన చర్యలు ఉంటాయని అన్నారు, హెల్మెట్ పెట్టుకోవడం వలన మీ ప్రాణాలు రక్షింపబడతాయాని, మీ వెనుక మీ కుటుంబం ఉందని వారి గురించి కూడా ఆలోచించాలని, నెంబర్ ప్లేట్ లేని వాహనాలకు తప్పని సారిగా పెట్టుకో వాలని కోరారు...రోడ్ ప్రమాదాలను నివారించే దిశగా ఇలాంటి స్పెషల్ డ్రైవ్ కొనసాగుతాయాని అన్నారు. ఈ ప్రత్యేక డ్రైవ్‌లో ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్, సీఐ అనీల్, ఎస్ ఐ. సహాదేవ్ సింగ్, సిబ్బంది పాల్గొన్నారు.

## పీఆర్టీయూ మంథని మండల అధ్యక్ష కార్యదర్శుల నియామకం





**మంథని, డిసెంబర్ 08:** పీఆర్టీయూ మండల అధ్యక్షులుగా ఎగ్గడి సురేష్ మరియు ప్రధాన కార్యదర్శిగా పచ్చిక స్వరూపని నియమిస్తూ ఉత్తర్వులను జారీ చేస్తున్నట్లు జిల్లా అధ్యక్షులు గందు కృష్ణమూర్తి తెలియజేసారు.

వీరి నియామకం తక్షణమే అమలు లోకి వస్తుందని అయన తెలిపారు. కాగా వీరి నియామకం పట్ల మండలశాఖ హర్షం వ్యక్తం చేసారు. తమను అధ్యక్ష కార్యదర్శులుగా నియమించిన జిల్లా శాఖ అధ్యక్షులు గందు కృష్ణ మూర్తి మరియు ప్రధాన కార్యదర్శి కానుగంటి శ్రీనివాస్ లకు ధన్యవాదాలు తెలిపారు. పీఆర్టీయూ సంఘ నియమావాలిని గౌరవిస్తూ జిల్లాశాఖ ఆదేశించిన కార్యక్రమాలకు పూర్తి స్థాయిలో సహకరిస్తామని నూతన అధ్యక్ష కార్యదర్శులు తెలిపారు..

## అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులను గెలిపించండి : కవ్వంపల్లి





**జీ న్యూస్ తిమ్మాపూర్:** గ్రామాల అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ బలపరచిన అభ్యర్థులను గెలిపించాలని మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ కోరారు. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థుల తరుపున సోమవారం మానకొండురు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తిమ్మాపూర్ మండలం నేదునూరు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి రెడ్డిగాని విజయ రాణి తరుపున ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వంలో గ్రామాలు అభివృద్ధిలో ముందుకు సాగుతున్నాయన్నారు. గత ప్రభుత్వం పది సంవత్సరాలుగా లో రేషన్ కార్డులు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తామని ఇవ్వలేదని విమర్శించారు. నేటి ప్రజా ప్రభుత్వంలో అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డులు అందించామని, పేదలకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్ అందుతుందన్నారు. రేషన్ కార్డుల లబ్దిదారులకు సన్న బియ్యం అందిస్తున్నామని, మహిళలకు ఉచిత బస్ సౌకర్యం కలిపిస్తూ ప్రజల మన్ననలు పొందామన్నారు. గత పది ఏళ్లలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పటికీ సర్పంచులకు నిధులు ఇవ్వక గ్రామాలు అభివృద్ధికి నోచుకోలేదని, రానున్న కాలంలో ప్రజా ప్రభుత్వంలో గ్రామాలకు నిధులు అందించి అన్ని రకాలుగా అభివృద్ధి చెందేలా చూస్తామన్నారు. నేదునూరు గ్రామంలో పలు సమస్యలు ఉన్నాయని అవి గత ప్రభుత్వం వాటిని పట్టించుకోలేదని, ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రెడ్డిగాని విజయ రాణి ని గెలిపిస్తే గ్రామంలోని సిసి రోడ్లు, వీధి దీపాలు, గ్రంథాలయ ఏర్పాటు, కుల సంఘాల భవనాలు, మహిళా సంఘాల భవనం ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. గ్రామానికి బస్సు సౌకర్యం అందుబాటులోకి వచ్చేలా చూస్తానని, పోచమ్మ టెంపుల్ నిర్మాణం చేపడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు రెడ్డిగాని రాజు, మాజీ సర్పంచ్ శ్రీగిరి రంగారావు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు గోపు మల్లారెడ్డి, కరివేద రంగారెడ్డి, నీలం చంద్రారెడ్డి, గంగుల లక్ష్మారెడ్డి రెడ్డిగాని స్వామి, మొగిలి, పార్టీ కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ప్రియురాలిని దారుణంగా హతమార్చిన ప్రియుడు

### టీ స్టాల్ నడుపుకుంటున్న మహిళ దారుణ హత్య



**జీ న్యూస్ భైంసా:** టీ స్టాల్ నడుపుకుంటు జీవనం సాగిస్తున్న మహిళ దారుణ హత్యకు గురైన సంఘటన కలకలం రేపింది. తనతో సహజీవనం చేస్తూ మరో వ్యక్తితో చనువుగా మాట్లాడుతుందనే అనుమానంతో ఆమె ప్రియుడు టీ స్టాల్లోనే సదరు మహిళను రాడ్డుతో దాడి చేసి, కత్తితో పొడిచి హతమార్చాడు. ఈ దారుణ ఘటన నిర్మల్ జిల్లా భైంసా పట్టణంలో జరిగింది. స్థానికులు, పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. భైంసా మండలం కుంసర గ్రామానికి చెందిన అశ్విని(30)కి వివాహం అయ్యి, బర్తలో మనస్పర్ధాల కారణంగా విడాకులు తీసుకొని ఒంటరిగా ఉంటుంది. ఈక్రమంలో ఆమెకు భైంసా పట్టణంలోని అంబేద్కర్ నగర్ కు చెందిన ఇప్పరే నగేష్ తో పరిచయం ఏర్పడింది. అది అక్రమ సంబంధానికి దారితీసి, ఇద్దరు కలిసి సహజీవనం చేస్తున్నారు. అశ్విని జీవనోపాధి కోసం భైంసా పట్టణంలోని సంతోషిమాత ఆలయం పక్కన నగేష్ టీ స్టాల్ పెట్టించాడు. ఈ మద్య కాలంలో అశ్విని మరో వ్యక్తితో తరచూ ఫోన్ మాట్లాడటం, చాటింగ్ చేస్తుందని నరేష్ అనుమానించాడు. దీనిపై తరుచు గొడవలు పడుతున్నారు. ఆమెను ఎన్నిసార్లు ప్రవర్తన మార్చుకోవాలని హెచ్చరించినా పట్టించుకోవటం లేదనే కక్షతో సోమవారం ఉదయం టీ స్టాల్లో ఉన్న ఆమెపై రాడ్డుతో దాడి చేసి, కత్తితో విచక్షణ రహితంగా పొడిచాడు. తీవ్రంగా గాయపడిన అశ్విని రక్తపుమడుగులో కొట్టుమిట్టాడుతూ స్పాట్ లోనే ప్రాణాలు కోల్పోయింది. ప్రియురాలిని హత్య చేసిన నగేష్ పారిపోకుండా ఆమె మృతదేహం పక్కన కూర్చుండిపోయాడు. దీనిని గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించడంతో, హుటాహుటిన ఘటనా స్థలానికి వచ్చిన భైంసా పోలీసులు నగేష్ ను అదుపులోకి తీసుకున్నారు. అశ్విని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, హత్యకు గల కారణాలపై నగేష్ తో పాటు స్థానికులను పోలీసులు విచారిస్తున్నారు.

## గ్రామాలను చీల్చుతున్న ఎన్ హెచ్ 563

### రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్న అధికారులు

**జీ న్యూస్.హుజురాబాద్:** హుజురాబాద్ మండలం పెద్దపాపయ్యపల్లి గ్రామంలో ఎన్ హెచ్ 563 బైపాస్ రోడ్డు వల్ల రాక పోకలు ఇబ్బందులుగా మారాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సోమవారం స్థానిక ప్రెస్ క్లబ్ లో ప్రెస్ మీట్ నిర్వహించి వారి ఆవేదనను వ్యక్తపరిచారు. . పెద్ద పాపయ్యపల్లి పల్లి రైతులు నరేడ్ల రాజిరెడ్డి, మూగల రాజిరెడ్డి మాట్లాడుతూ... నూతనంగా నిర్మిస్తున్న కరీంనగర్ నుండి వరంగల్ వెళ్లే ఎన్ హెచ్ 563 హైవే రోడ్డు వల్ల హుజురాబాద్ నుండి కనుకులగిద్ద కు వెళ్లే దారిలో వెహికల్ అండర్ పాస్ ఇవ్వకుండానే హైవే రోడ్డు నిర్మించారు. దీనివల్ల రాకపోకలు ఇబ్బందిగా మారాయని, ఎస్టి కాలనీలో మరియు రావులపల్లి కు వెళ్లే దారిలో కూడా అండర్ పాస్ లు ఇవ్వకుండానే రోడ్డు నిర్మిస్తున్నారన్నారు. ఇది నిర్మించడం వల్ల గ్రామాలకు వెళ్లాలంటే 8 ఫీట్ల రోడ్డు పై ఎక్కి దిగాల్సి వస్తుందని వాపోయారు. ఈ రోడ్డు నిర్మించిన తర్వాత పూర్తిగా రాకపోకలు నిలిచిపోయే అవకాశం ఉందని, ఈ సమస్య గురించి అధికారులకు, ప్రజాప్రతినిధులకు ఎంత వేడుకున్నా పట్టించుకోవడంలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే ఈ మధ్యకాలంలో కేంద్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కారీ నుండి ప్రాజెక్ట్ డైరెక్టర్ కి సూచనలు ఇప్పించిన పట్టించుకోలేదన్నారు. హైకోర్టులో కేసు వేసినప్పటికీ అధికారులకు కోర్టు ఆదేశించిన దానిని మార్పులు చేర్పులు చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయమై ప్రశ్నించగా నేషనల్ హైవే అథారిటీ అధికారులు రైతుల పై అక్రమ కేసులు పెట్టి రైతులను ఇబ్బందులు గురి చేస్తున్నారని ఆరోపించారు. రైతుల ఆవేదనను ప్రభుత్వం అర్థం చేసుకొని గ్రామాల మధ్యలో రాకపోకలు జరిగేలా, ట్రాక్టర్ వెళ్లేటట్టుగా కనీసం 8 ఫీట్ల ఎత్తుతో వెహికల్ అండర్ పాస్ వే లు నిర్మించి నీరు నిలవకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు రావుల సమ్మిరెడ్డి, సమ్మిరెడ్డి, పున్నం చందర్, తదితరులు పాల్గొన్నారు.








## పంచాయతీల అభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యం కంది

**జీ న్యూస్, ఆదిలాబాద్:** గ్రామపంచాయితీలు అభివృద్ధి చెందాలంటే అధికారంలో ఉన్న కాంగ్రెస్ బలపరచిన సర్పంచ్ అభ్యర్థులను గెలిపించుకోవాలని ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం ఆయన కాంగ్రెస్ శ్రేణులతో కలిసి సాత్నాల మండలంలో పర్యటించారు, మండంలోని గ్రామపంచాయితీల సర్పంచ్ అభ్యర్థులకు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. సాత్నాల మండంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులు మాంగుర్లలో సట్ల ప్రతాప్, సుందరగిరిలో కమలాబాయి,సాంగ్వి (జీ)లో ఆత్రం నగేష్ , మారుగూడ లో కుమ్ర చంద్రకాంత్ దుబ్బగూడ లో టేకం ముఖేష్, న్యూ రాంపూర్ లో గడ్డం వేణుగోపాల్ రెడ్డి , ఖారలో ఆర్ ఎస్ జంగు, దౌనలో లక్ష్మీబాయి మోహన్, మేడిగూడ (ఆర్) లో మడపాసి సీమ శ్యాంసుందర్ , జామినిలో పెందూర్ ఇస్తారి, కాన్క మేడిగూడ లో చిన్నక్క, సయిద్ పూర్ లో పెందూర్ అశ్విని రాజేశ్వర్,తోయిగూడ లో అనిత ప్రవీణ్ చౌహాన్లను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.గ్రామపంచాయితీల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యమని వెల్లడించారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు అండదండలతో గ్రామాలన్ని అభివృద్ధి చేసుకుందామన్నారు. అన్ని గ్రామ పంచాయితీలలో కాంగ్రెస్ బలపరచిన సర్పంచ్ అభ్యర్థులను గెలిపించుకోవాలని అందరు విజయం కోసం కృషి చేయాలని కోరారు. ఎప్పుడు ఎలాంటి అవసరమొచ్చినా తాను అండగా ఉంటానని అందరం కలిసి గ్రామాల సమస్యలను పరిష్క రించుకొని అభివృద్ధి దిశగా పయనింప చేద్దామ న్నారు. ఈ కార్యక్రమంలో గిమ్మ సంతోష్ రావు, కలాల శ్రీనివాస్, ఆవుల వెంకన్న, రాంకు మా ర్ ఇమ్రాన్ , అల్చెట్టి నాగన్న, ఎంఎ షకీల్, శ్యాంరావు, సంటెన్న, రవీందర్, అవినాష్ ,తమ్మల చందు, రవీందర్రెడ్డి, చంద్రషావు,ప్రశాంతదితరులుపాల్గొన్నారు.

